నవభూమి
హైదరాబాద్
22 జుల్తై,2025 మంగళవారం|పేజీలు:6
www.epaper.navabhoomi.in

# వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 21:** వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలి జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం తక్కువనమోదైనా%ొ% గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి అన్ని విభాగాలు అప్రమత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో 150 బృందాలను ఏర్పాటు చేశాం వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూం నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే టీంలను పంపిస్తున్నాం పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు గ్రౌండ్ లో ఉండాలి హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలి జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలి గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి పీహెచ్ సీ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాల్సిందే కలెక్టర్లు ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేస్తున్నా అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు ప్రతీ రోజు కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి రిపోర్టును అందించాలని సీఎస్ ను ఆదేశిస్తున్నా వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్మెంట్ ఉండాలి 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచాం యూరియా స్టాక్ కు సంబంధించి ప్రతీ ఎరువుల షాప్ దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై డిస్ ప్లే చేయాలి స్టాక్ డిటైల్స్ ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలి ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు కృత్రిమంగా క్రియేట్ చేస్తున్నారు ఆందోళన అవసరం లేదు.. కావాల్సినంత యూరియా స్టాక్ ఉంది.

ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోండి రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదు ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయండి రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయి గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదు సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగింది రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగింది ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తీసుకోవాలి శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలి ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసుకోవాలి ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలి

ఎరువుల ఫిర్యాదులకు సంబంధించి ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను సీఎం రేవత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ 96,95,299 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని.. సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందన్నారు. అంతేకాదు రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందన్నారు. జులై 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరపాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసుకోవాలని.. అలాగే ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు

**ఆ జీవోపై సీఎం రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం**

కొమరం భీమ్ కన్జర్వేషన్ కారిడార్ ఏర్పాటు కోసం ప్రకటించిన జీవో నెంబర్ 49ను రేవంత్ ప్రభుత్వం నిలిపేసింది. జీవో నెంబర్ 49ను నిలుపుదల చేయాలని అధికారులని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి (%జవీ =వఋుత్ష్ర =వ౧౧౧%). ఆదివాసి ప్రజల అనుమానాలు, ఆందోళనల నేపథ్యంలో జీవో నెంబర్ 49ను నిలుపుదల చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డినీ కలిసి మంత్రి సీతక్క, ఆదివాసీ నేతలు ధన్యవాదాలు తెలిపారు.

మరోవైపు.. తెలంగాణ రైజింగ్-2047పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇందుకు అనుగుణంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ అభివృద్ధి, పురోగతిపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ(సోమవారం) కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులు, శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఏటీసీల అభివృద్ధి, పనుల్లో పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత సమయానికి అనుగుణంగా వీలైనంత త్వరగా ఏటీసీల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

ఏటీసీల అభివృద్ధి, పురోగతిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని సీఎం చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు దశల్లో 111 ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు అధికారులు. ఫేజ్-1లో 25, ఫేజ్-2లో 40, ఫేజ్-3లో 46 ఏటీసీలని అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. ఫేజ్-1, ఫేజ్-2లో ఇప్పటి వరకు 49 ఏటీసీలు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు అధికారులు. ఏటీసీలను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైతే నైపుణ్యం కలిగిన నిర్మాణ సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. జీనోమ్ వ్యాలీలో ఒక మోడల్ ఏటీసీని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి. ఫార్మా, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ పరిశ్రమలకు అవసరమైన శిక్షణ అందించే కోర్సులు అక్కడ నిర్వహించాలని సూచించారు. అవసరమైన స్థలం కేటాయింపుతో పాటు అధునాతన సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. గిగ్ వర్కర్స్ పాలసీపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. గిగ్ కార్మికులకు ప్రతిపాదిత పాలసీని సమీక్షలో ముఖ్యమంత్రికి వివరించారు అధికారులు. గిగ్ వర్కర్స్‌కు చట్టబద్ధమైన గుర్తింపు అంశాన్ని పాలసీలో ప్రతిపాదించారు అధికారులు. సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించేలా ప్రతిపాదనలు చేశారు. గిగ్ కార్మికుల పాలసీపై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. గిగ్ కార్మికులకు సంబంధించిన పూర్తి డేటా ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ముఖ్యమంత్రి. సంక్షేమ నిధి ఏర్పాటు చేయడంతో పాటు గిగ్ వర్కర్లకు ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు.

# స్కైవాక్‌వేల నిర్మాణం పూర్తయ్యేనా?

- మెహిదీపట్నం, సికింద్రాబాద్ వద్ద అసంపూర్తిగా ప్రాజెక్ట్‌ల నిర్మాణ పనులు
- బీఆర్ఎస్ హయాంలోనే ఉప్పల్ ప్రాజెక్ట్ పూర్తి, ప్రారంభం
- మిగిలినవాటిని పూర్తిచేయడంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం
- త్వరగా అందుబాటులోకి తీసుకురావాలంటున్న పాదచారులు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 21:** నగరంలో స్కైవాక్‌ల నిర్మాణం ఒక అడుగు ముందుకు, రెండడుగులు వెనక్కి అన్నట్లుగా మారింది. ముఖ్యంగా హెచ్ఎండీఏ రూపొందించిన ప్రణాళికలు ఇప్పటికీ పట్టాలెక్కే పరిస్థితులు కనిపించడం లేదు. నగరంలో ప్రధాన జంక్షన్ల వద్ద వాహన ప్రమాదాలు తగ్గించడం, రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేలా రూపొందించిన ప్రణాళికలన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇప్పటివరకు ఒక్క ఉప్పల్ జంక్షన్ స్కైవాక్ వే తప్ప.. మెహదీపట్నం వద్ద ప్రారంభించిన స్కైవాక్ పనులు, సికింద్రాబాద్ జంక్షన్‌లో దాదాపు కిలోమీటర్‌కు పైగా విస్తీర్ణంతో చేపట్టిన స్కై వాక్ వే పనులు పూర్తికాలేదు.

**నిర్మాణం పూర్తయ్యేదెన్నడో?**

ముంబై హైవే, శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వెళ్లే మార్గాల్లో అత్యంత ట్రాఫిక్ మెహదీపట్నం జంక్షన్‌లో ఉంటుంది. సిటీ బస్సులు ఓవైపు, ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాలతోపాటు, నిత్యం వేలాదిగా ఐటీ కారిడార్‌కు ప్రయాణించే వాహనదారులతో ఈ ప్రాంతం కిక్కిరిసిపోతుంది. వాహనదారులతోపాటు, రైతు బజార్‌కు వచ్చేవారు ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కొవాల్సిందే. దీంతో ట్రాఫిక్ సమస్యలు లేకుండా నడిచేందుకు వీలుగా స్కైవాక్ వేకు బీఆర్ఎస్ హయాంలోనే పనులు ప్రారంభించారు. కానీ ఇప్పటికీ ఆ ప్రాజెక్టు పనులు సాగుతూనే ఉన్నాయి. తొలుత ప్రాజెక్టుకు రక్షణ శాఖ ఆమోదం లభించకపోయినప్పటికీ.. ఇటీవల ప్రాజెక్టు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయినా కూడా ఈ ప్రాజెక్టులో ఎలాంటి పురోగతి లేకుండా పోయింది. ఇక ట్రాన్స్‌పోర్టు హబ్‌గా పేరుగాంచిన సికింద్రాబాద్ రైల్వే జంక్షన్ ప్రాంతంలో నిర్మించనున్న స్కైవాక్‌వే సికింద్రాబాద్ బస్ బే, రైతీఫైల్, ఉప్పల్ బస్‌బేతోపాటుగా, రైల్వే స్టేషన్‌కు వచ్చిపోయే వారికి వీలుగా ఉంటుంది. ఎలివేటర్లు, ఇంటర్మీడియట్ టన్నెల్ వాక్‌లు, బస్ బే ఏరియా, ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు వంటివి స్కైవాక్ వేల ద్వారా అందుబాటులోకి వస్తాయి. కానీ ఏడాది కాలంగా ఉప్పల్ స్కై వాక్‌వే మినహా సికింద్రాబాద్ గానీ, మెహదీపట్నం ప్రాజెక్టులు గాని ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఇక అందుబాటులో ఉన్న ఉప్పల్ స్కై వాక్ వే వద్ద నిర్వహణ లోపంతో తరుచూ సమస్యలు వస్తున్నాయి. ముఖ్యంగా లిఫ్టులు నిలిచిపోవడం, పారిశుద్ధ్య సమస్యతో బాటసారులు ఈ వాక్‌వేలో నడిచే సమయంలో అసౌకర్యానికి గురవుతున్నారు.

**3 భారీ స్కైవాక్ వే పనులకు శ్రీకారం..**

బీఆర్ఎస్ హయాంలో నగరంలో హెచ్ఎండీఏ సంస్థ ప్రధాన జంక్షన్ల వద్ద మూడు భారీ స్కై వాక్ వేలను నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో ఉప్పల్ స్కై వాక్ వేను మూడేళ్ల కిందటే అందుబాటులోకి తీసుకువచ్చింది. అయితే మెహదీపట్నం స్కైవాక్ వే పనులు ఇప్పటికీ నిర్మాణ దశలోనే ఉన్నాయి. ఇక సికింద్రాబాద్ స్కైవాక్ నిర్మాణ పనులకు సంబంధించి ప్రణాళికలే కార్యరూపంలోకి రాకపోవడంతో నగరంలో ఈ ప్రాజెక్టుల పురోగతి ప్రశ్నార్థకంగా మారింది. బహుళ ప్రయోజనాలు ఉండే ఈ స్కైవాక్ వేల నిర్మాణం వలన నగరానికి ప్రత్యేక గుర్తింపు వచ్చే అవకాశం ఉంది. గతంలో హెచ్ఎండీఏతోపాటు జీహెచ్ఎంసీ కూడా నగరంలో స్కైవాక్ వేలను నిర్మించింది. కానీ హెచ్ఎండీఏ ప్రారంభించిన రెండు ప్రాజెక్టులలో ఎలాంటి పురోగతి లేకుండా పోయింది.

# భారీ వర్షం.. భాగ్యనగర వాసులకు బిగ్ అలర్ట్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 21:** హైదరాబాద్ మహానగరంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. సోమవారం సాయంత్రం 5 నుంచి 8 గంటల మధ్య భారీ వర్షం కురిసే అవకాశముందని ఇప్పటికే ట్రాఫిక్ పోలీసులు ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. అత్యవసరమైతే తప్ప.. అనవసరంగా ప్రయాణాలు చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ట్రాఫిక్ పోలీసులు, హైదరాబాద్ నగర పాలక సంస్థ, డీఆర్ఎఫ్ అందించే సమాచారాన్ని తెలుసుకుని.. వారి సూచనలు పాటించాలని విజ్ఞప్తిచేశారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ నగరంలో సైతం ఇటీవల పలు రోజులపాటు వరుసగా వర్షాలు కురిసిన విషయం విదితమే. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు ప్రభుత్వం ఇప్పటికే సూచించింది

# బాలానగర్ ఏసిపిని మర్యాదపూర్వకంగా కలిసిన ఓసీ సంఘం నేత భాస్కర్ రెడ్డి



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి జూలై 21:** బాలానగర్ ఏసిపి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పింగళి నరేష్ రెడ్డిని తెలంగాణ స్టేట్ ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి నరేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటానని, వారి సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు పోలీసులు కృషి చేస్తారని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు బన్నాల



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఐటి మున్సిపల్ శాఖ మంత్రివర్యులు సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కేటీఆర్‌ని నంది నగర్‌లోని వారి నివాసంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి షాలువాతో సత్కరించి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,బాణాల నారాయణరెడ్డి,బాలకృష్ణ గౌడ్,జిల్లాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు,

# కురుస్తున్న వర్షాలు- వరినాట్లకు సిద్ధమైనా రైతులు

**కుత్బుల్లాపూర్ - జూలై 21:(నవభూమి ప్రతినిధి)** గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల దుక్కి దున్ని వరి నాట్లకు సిద్ధమవుతున్నామని నూతనకల్ కి చెందిన కిషన్ అనే రైతు పేర్కొన్నారు. అయితే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విత్తనాలను, ఫెర్టిలైజర్స్ ను అందుబాటులో ఉంచాలని కిషన్ కోరారు.ఆనందంగా ఉంది.వర్షాలు పడకపోవడంతో ఆందోళన చెందినా రైతాంగానికి, గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల ప్రాణం లేచి వచ్చిందని నూతనకల్ కు చెందిన రైతు చిన్నోళ్ల ప్రభుదేవ్ అన్నారు. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల భూగర్భ జలాలు నిండాయని, దీంతో వరి నాట్లకు సిద్ధమయ్యామని రైతు ప్రభుదేవ్ పేర్కొన్నారు



# అమ్మవార్ల ఫలహారం బండ్లు యువతలో భక్తి శ్రద్ధలు, ఐక్యతను పెంపొందిస్తాయి: టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 21:** యువతలో ఆత్మగౌరవం, ఐక్యత, భక్తి శ్రద్ధలను అమ్మవార్ల ఫలహారం బండ్లు పెంపొందిస్తాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. బోనాల పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో నిర్వహించిన ఫలహారం బండ్ల ఊరేగింపుల్లో డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి తరం యువతకు మన సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పారు.

ఈ ఊరేగింపుల్లో కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, డీజే పాటలు, డప్పుల వాయిద్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహిళలు, చిన్నారులు, యువకులు ఎంతో ఉత్సాహంగా వెంట రాగా, ఊరేగింపులు కన్నుల పండుగగా జరిగాయి. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బేగంపేట శ్రీనివాస్ రెడ్డి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, గాజుల మహేష్ గౌడ్, సాయి, కలికోట శంకర్, బాలరాజ్, శ్రవణ్, మల్లేష్ యాదవ్, ఎల్లేష్ యాదవ్, నరసింహ యాదవ్, కుమార్ యాదవ్, సప్పిడి భాస్కర్, రమాదేవి, గంధం చంద్రశేఖర్, అరుణ్ గౌడ్, బాకీ, రాకేష్, పర్వేజ్, అనిల్ యాదవ్ బత్తుల, శ్రీ జై భవాని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ బండారి నవీన్ గౌడ్, యాదవ సంఘం సభ్యులు, ఉదయ్ మిత్రమండలి, అంజి రెడ్డి, రవి ముదిరాజ్, పుష్ప రాజ్, మైకేల్, శ్రీధర్ గౌడ్, రాము గౌడ్, శంకర్, రామేశ్వర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# లిఫ్ట్ ప్రమాదంలో గాయపడిన మహిళలు

■ పరామర్శించిన బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 21:** 124వ డివిజన్‌లోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన మహిళలు బీరంగూడలోని స్రవంతి సిల్క్స్ షాపింగ్ మాల్‌లో పనిచేస్తుండగా లిఫ్ట్ ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో జబీనా సుల్తానా, హీనా, చంద్రకళ, మెహ్మూదా, జుబేదా గాయాలు అయ్యాయి. పింకీ అనే మహిళ కాలికి గాయం కారణంగా శస్త్రచికిత్స జరిగింది. అదేవిధంగా యశోద, యస్మీన్, లతలకు తీవ్రమైన గాయాలయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు గాయపడిన మహిళలను పరామర్శించేందుకు సోమవారం వారి ఇళ్లకు వెళ్లారు. వారు ఎదుర్కొంటున్న ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అవసరమైన నిత్యావసర సరుకులను వారికి అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు సాయి గౌడ్, కళ్యాణ్, రాజు, ఫజల్, బాలస్వామి, చంద్రశేఖర్, రహీం, కటిక రవి,ప్రీతి, లక్ష్మి, సుల్తానా బేగం, ఆఫ్రిన్ పాల్గొన్నారు

# నీటమునిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం





**మేడ్చల్ - జూలై 21(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మున్సిపల్ పరిధి కిష్టాపూర్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ దేవాలయం ముంపునకు గురైంది. ఇటీవల కురిసిన భారీ వర్షం నీటితో పాటు ఆలయం పక్కనే ఉన్న ఓ గోదాం నుండి వచ్చే మురికి నీటితో ఆలయ ప్రాంగణం లోకి భారీ ఎత్తున నీరు చేరింది. దేవాలయం తో పాటు దేవాలయం ముందు ఉన్న ఆర్చి వరకు నీరు నిండిపోయింది. దీనివల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం వెంటనే మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని ఆ గ్రామానికి చెందిన వేముల రాజిరెడ్డి తెలిపారు. రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి రోడ్డుపై నిలిచిన వరద నీటితో పాటు, ఆలయం పక్కనే ఉన్న గోధుమల నుండి ఆలయం వైపు వరద వస్తుండడం వల్ల ఆలయం ప్రాంగణంతో పాటు దేవాలయంలోకి వరద చేరడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. గోదాం నుండి డ్రైనేజీ నీరు వస్తుందని తెలిపారు. మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి ఆలయంలోకి చేరిన మురికి వర్షపు నీటితో పాటు మురికి నీటిని తొలగించాలని వేముల రాజిరెడ్డి డిమాండ్ చేశారు

# గిగ్ వర్కర్స్ ప్రతిపాదిత పాలసీని సమీక్షలో ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 21:** గిగ్ వర్కర్స్‌కు చట్టబద్ధమైన గుర్తింపు అంశాన్ని పాలసీలో ప్రతిపాదించిన అధికారులు సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించేలా ప్రతిపాదన గిగ్ వర్కర్స్ పాలసీపై అధికారులకు పలు సూచనలు చేసిన సీఎం గిగ్ కార్మికులకు సంబంధించిన పూర్తి డేటా ఆన్ లైన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించిన ముఖ్యమంత్రి సంక్షేమ నిధి ఏర్పాటు చేయడంతో పాటు గిగ్ వర్కర్లకు ప్రమాద బీమా, హెల్త్ ఇన్స్యూరెన్స్ సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించిన సీఎం

# నల్ల పోచమ్మ తల్లికి తొట్టెల ఊరేగింపు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన జివిఆర్ తెల్ల హరికృష్ణలు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 21:** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి డివిజన్‌లోని సంగీత్‌నగర్ కొమ్మన్‌గడ్డ వద్ద నల్ల పోచమ్మ తల్లి ఆలయ సమీపంలో భక్తిశ్రద్ధలతో తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. కూతురు సత్యనారాయణ నివాసం వద్ద నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని రాకేష్, పండు, విష్ణు పటేల్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జివిఆర్), తెలంగాణ బీసీ నాయకుడు, జర్నలిస్టు తెల్ల హరికృష్ణ లు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా కూతురు సురేష్, కొమ్ము బాబు, కూతురు విష్ణువర్ధన్, చింతపట్ల శ్రీనివాసరావు, శంకర్ నాయుడు, సిహెచ్ రవి, కే సత్యనారాయణ, ఎన్.రాజు, రామకృష్ణ, కే.రాజు, కృష్ణారెడ్డి, కే.సాయి కిరణ్ పటేల్, బి.బాలాజీ, అవినాష్, శ్రీనివాస్, వాలి, సుగీత్ తదితరులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# కులవృత్తులను కాపాడుతామన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఏమైందీ

- మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్
- ఏ కులవృత్తిపై ప్రభుత్వం దృష్టి సారించడంలేదు
- ఆదాయం వచ్చే కులవృత్తులను నాశనం చేయాలని ప్రభుత్వం చూస్తోంది
- గీత కార్మికులకు 5 ఎకరాల పొలం ఇస్తామని చెప్పారు






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 21:** గీత కార్మికులు చెట్లపై నుంచి పడి చనిపోతే పది లక్షల ఎక్స్ గ్రేషియా ఇస్తామని ప్రభుత్వం చెప్పింది లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లుగీత వృత్తిని బంద్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది కల్లు కంపౌండ్ ద్వారా పది కులాలు బ్రతుకుతున్నాయి ఉప్పల్ లో తాటి చెట్లు కొట్టి గీత కార్మికులకు నష్టంచేశారు కల్లు కంపౌండ్ ను నిషేధిస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తోంది లిక్కర్ కంపెనీలు,డిస్టలరీలన్నింటిని
ఒకరిద్దరు చేతుల్లో నడుస్తున్నాయి లిక్కర్ కంపెనీల కమీషన్లకు కక్కుర్తిపడి,లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లు కాంపౌండ్ బంద్ చేయాలని చూస్తున్నారు కల్లులో మీరే ఏదో కలిపి కుట్ర చేస్తూ ఓఆర్ఆర్ లోపల కల్లుపై నిషేధం విధించాలని చూస్తున్నారు ఎన్టీఆర్ మద్యనిషేధం సమయంలోను కల్లును నిషేధించలేదు కల్లు,నీరాకు ఔషధ గుణాలు ఉంటాయి నీరాను ప్రయివేటు వాళ్లకు అప్పగించారు కులవృత్తిని అవమానించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది రాష్ట్రంలో డ్రగ్స్,గంజాయిని నిషేధించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలం అవుతుంది కల్తీ పాలు అరికట్టడంపై ప్రభుత్వం ఎందుకు దృష్టిపెట్టడం లేదు రాష్ట్రంలో విచ్చలవిడిగా ఫార్మా కంపెనీలకు పర్మిషన్లు ఇస్తున్నారు ఇతర రాష్ట్రాల్లో నిషేదించిన బీర్లను తెలంగాణలో అమ్ముతున్నారు నియోజకవర్గంలో ఒక్కో ఎమ్మెల్యేకు 10 నుంచి 15 లక్షలు ఇస్తున్నారు దాదాపు 35మంది ఎమ్మెల్యేలు నెలవారీ డబ్బులు తీసుకుంటున్నారు కల్తీకల్లును ప్రోత్సహిస్తున్నది ఎవరు అనేది ప్రభుత్వం తేల్చాలి గీత సంఘాల నుంచి ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకుంటూ కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నారా...? బిఆర్ఎస్ హయాంలో జిల్లాకో నీరా కేంద్రం పెట్టాలని భావించాము హైదరాబాద్ నగర నడిబొడ్డున నీరా కేఫ్ పెట్టి కులవృత్తిని కాపాడాము కల్లు కంపౌండ్ దమ్ముంటే బంద్ చేసి చూడండి కల్లు కంపౌండ్ బంద్ చేస్తే ప్రభుత్వాన్ని నడవనీయం మళ్లీ కేసీఆర్ సీఎం కాగానే కల్లు దుకాణాలను తెరిపిస్తాము వైన్ షాపులు కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ఇస్తాము నిజామాబాద్ జిల్లాలో గౌడ కులస్తులపై నిషేధం విధించారు 60మంది గౌడ కుల స్త్రీలు గుడికి వెళ్తే గుళ్లోకి రావద్దని వెనక్కి పంపారు లక్షల,లక్షలు మామూళ్లు తీసుకుని కల్లు దుకాణాలు బంద్ చేస్తామని అంటే చూస్తూ ఊరుకోము కల్లు దుకాణాలు బంద్ పెడితే బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద మామూళు తీసుకుంటున్న ఎమ్మెల్యేల పేర్లు బయటపెడతాము హైదరాబాద్ నగర శివారు ప్రాంతంలో గీత చెట్లు ఉన్నాయి కల్లు కంపౌండ్ పేదోళ్లకు రిక్రియేషన్ సెంటర్ లాగా వుంటుంది మేము అధికారంలోకి వచ్చాక లిక్కర్ మాఫియా నుంచి,కల్లు కంపౌండ్ నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటాము కల్లు చెట్లు నరికిన వారిపై కేసులు పెట్టండి కల్లు నిషేదిస్తే ఎవరిని వదిలిపెట్టం వెంటాడి వేటాడుతాము ..మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ ... దశాబ్దాలుగా కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తోంది సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల వివక్ష చూపుతున్నారు కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీకి గుర్తుకు రాలేదా 34 శాతం రిజర్వేషన్లపై 2013లో కాంగ్రెస్ పార్టీ కోర్టుకు అఫిడవిట్ ఇచ్చి ఈసారికి మాత్రమే బీసీ రిజర్వేషన్లు అని చెప్పింది కాంగ్రెస్ పార్టీ మూలంగానే ఏపీ,తెలంగాణలో బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి బీసీలకు రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి బీసీల పట్ల రేవంత్ రెడ్డి
ఎప్పుడూ సానుకూలంగా లేరు 2018లో మహారాష్ట్రలో ఆర్డినెన్స్ ఇచ్చి ఎన్నికలకు వెళ్తే నామినేషన్లు తర్వాత కోర్టుతీర్పు ద్వారా ఎన్నికలు ఆగాయి కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళ్ళడంతోనే బీసీలకు గతంలో రిజర్వేషన్లు రాలేదు ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకువెళ్లే సోయి రేవంత్ రెడ్డికి లేదు బీసీ రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ వద్దకు తీసుకువెళ్లి కేంద్రంపై పోరాటం చేస్తామని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్తున్నారు బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చి ఎన్నికలు నిర్వహించాలి తుంగతుర్తి నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా గౌడన్నలకుఇస్తామన్న హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసిన శ్రీకాంత్ అనే యువకుడిని కొట్టించారు జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేస్తామని రేవంత్ రెడ్డి మాటతప్పారు శ్రీకాంత్ పై జరిగిన దాడిపై సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ .
కల్లు అనేది ప్రకృతి పానీయం కల్లుని నిషేధించాలని ప్రభుత్వం చూస్తోంది కల్తీ కల్లును కచ్చితంగా అరికట్టాలి కల్లును నిషేదిస్తే కబడ్దార్ రేవంత్ రెడ్డి కల్లు మందువాలు,కల్లు గీత కార్మికుల జోలికి వస్తే రాజకీయంగా మీ సంగతి తెలుస్తాం కల్లుగీత కార్మికులకు 25శాతం వైన్ షాపులు కేటాయిస్తామని హామీ ఇచ్చి మాటతప్పారు కల్లుగీత కార్మికులను దొంగల్లా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు గీత కార్మికుల ఉసురు కచ్చితంగా ప్రభుత్వానికి తగులుతుంది నీరా కేఫ్ ను హైదరాబాద్ నగరంలో పెడితే కాంగ్రెస్ వచ్చాక ఆగం చేశారు నీరా కేఫ్ లను జిల్లాలకు విస్తరించాలని బిఆర్ఎస్ హయాంలో నిర్ణయం తీసుకున్నాము నీరా ఉత్పత్తులను నిర్వీర్యం చేశారు (ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు గట్టు రాంచందర్ రావు ,నాగేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# వైభవంగా బోనాల ఉత్సవాలు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 21:** గౌలిగూడ మహంకాళి మాతేశ్వరిదేవాలయంలో మెట్టుపల్లి రమేష్ ఆర్కెస్ట్రా కార్యక్రమాలు ప్రజలను అలరించాయి మహంకాళి మాతేశ్వరి మాత దేవాలయం చైర్మన్ కైలాష్ సెక్రటరీ శివ చంద్ర ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు సోమవారం నాడు వైభవంగా నిర్వహించారు రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో అభ్యుదయ కళారంజని బృందం చే జానపద ఆర్కెస్ట్రా మెట్టు పల్లి రమేష్ నేతృత్వంలో వైభవంగా నిర్వహించారు కళాకారులు అన్ని మల్లె అనిల్ కుమార్ జవాజి ప్రవీణ్ డప్పు కొమురయ్య కీబోర్డ్ చంటి,ఉగ్రసీన్ ,నరేష్ ప్యాడ్ సింగర్ శ్రీకాంత్, రాజు సింగర్ రామ సింగర్ సౌజన్య డాన్సర్ కావ్య డాన్సర్ సంధ్య డాన్సర్ లచే కార్యక్రమం వైభవంగా నిర్వహించారు భక్తి గీతాలు జానపద గీతాలు సినిమా గీతాలు ఆలపించారు ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆ కట్టుకున్నాయి అనిల్ కుమార్ తనదైన శైలిలో జానపద గేయాలు ఉతలూగించారు మెట్టుపల్లి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు ఉత్సవాల కమిటీ చైర్మన్ ఉత్సవాల కమిటీ చైర్మన్ కైలాష్ ముదిరాజ్ శివ చంద్ర పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు నిర్వాహకులు కళాకారులను అభినందించి సత్కరించారు

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కార్యకర్తను పరామర్శించిన బండి రమేష్





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 21:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కూకట్ పల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ కార్యకర్త మోయిజ్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ సోమవారం పరామర్శించారు. ఆయనతో పాటు పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోయిజ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న బండి రమేష్, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలంటూ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము సంతోష్, సలీం, శివ చౌదరి, బాలరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్ ఎన్టీ బీసీ అండర్ పాస్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి



**మేడ్చల్ 21:(నవభూమి ప్రతినిధి)-** ఘట్కకేసర్ ఎన్టీపీసీ అండర్ పాస్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.వరంగల్ రహదారిలో మార్గంలో ఘట్కేసర్ ఎన్టీపీసీ అండర్ పాస్ నిర్మాణం అంశంపై జాతీయ రహదారుల రీజనల్ డైరెక్టర్ ని కలిసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన ప్రాంతంలో రహదారి గుండా అనునిత్యం కళాశాలలు పాటు యాదాద్రి దైవదర్శనం కొరకు వేలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉన్న క్రమంలో అనేక ప్రమాదాలకు ఆవాసంగా మారిందని ఈ ప్రాంతంలో అండర్ పాస్ నిర్మాణం కొరకు టెండర్ ప్రక్రియలో గణనీయమైన ఆలస్యం జరుగుతుందని,లక్షలాది ప్రజలకు ఉపయోగకరంగా ఉండే ఈ అండర్ పాస్ ను త్వరితగతిన పూర్తి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు

# నేడు కరెంటు ఉండని ప్రాంతాలు



**మేడ్చల్- జూలై 21:(నవభూమి ప్రతినిధి)** 11కేవీ ఏపీఎల్ ఎల్ సి ఫీడర్, దూలపల్లి ఫీడర్, అపెరల్ పార్క్ ఫీడర్, 33/11కేవీ గుండ్లపోచంపల్లి ఎస్ ఎస్ నుండి నైబర్‌హుడ్ ఫీడర్ లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని గుండ్ల పోచంపల్లి విద్యుత్ శాఖ ఏఈ కే విజయ్ కుమార్ తెలిపారు. చెట్ల నరికివేత, నిర్వహణ పనులు ఉండడంవల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల దూలపల్లి ఫీడర్, డిఆర్ఎస్ స్కూల్ ప్రాంతం, నైబర్‌హుడ్ ఫీడర్- లక్ష్మీనగర్, ఒరిజెత 1,2,3, టెనెంట్ ప్రాపర్టీ, నైబర్‌హుడ్, ఎ జి సైట్, మానిక్ రెడీ నగర్, అపర్ణ, అప్పరల్ పార్క్ ప్రాంతాలకు కరెంటు అంతరాయం ఉంటుందని, ఇందుకు వినియోదారులు సహకరించాలని ఎ ఈ, కే. విజయ్ కుమార్ కోరారు.

# అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి

## ■ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - జూలై 21:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని మూడు గుళ్ల దేవాలయంలో నిర్వహించిన బోనాల జాతర ప్రత్యేక పూజల్లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలతో ప్రజలంతా ఐకమత్యంతో జరుపుకునే వేడుకలు బోనాలు అని అన్నారు. ప్రజలంతా ఎల్లమ్మ తల్లి దయతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కావడి చంద్రా రెడ్డి, గోపాల్ రెడ్డి, సత్తి రెడ్డి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు బల్వంత్ రెడ్డి పటేల్, సామల నర్సింహా రెడ్డి, పెద్ది మల్లేశం, మురళీ గౌడ్, నరహరి గౌడ్, నార్లకంటి నగేష్, బిక్షపతి గౌడ్, వీరా రెడ్డి, నాయకులు మధు రెడ్డి, నార్లకంటి శ్యామ్, ఆటో బలరాం, కుంట వేణు, శంకర్ రెడ్డి, నల్ల ప్రసాద్, నారాయణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికై 23న చలో సెక్రటేరియట్ పోస్టర్ ఆవిష్కరణ

## ■ ఛలో సెక్రటేరియట్‌ను జయప్రదం చేయండి



**కుత్బుల్లాపూర్ - జూలై 21:(నవభూమి ప్రతినిధి)** సూరారం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ దగ్గర భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే చలో సెక్రటేరియట్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షు,కార్యదర్శులు ఎం చంద్రకాంత్, బ్యాగరి వెంకటేష్ మాట్లాడుతూ, రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను పరిష్కారానికై ఈ నెల 23న చలో సెక్రటేరియట్ ను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.గత ప్రభుత్వం విద్యార్థి,ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయింది. గత ప్రభుత్వం చేసిన తప్పిదలు లేకుండా చూస్తామని చెప్పి పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన లిఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని,విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని,నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చినలి ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 16 నెలలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు సరికాదని అన్నారు.ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ, ప్రవేట్, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేయడానికి పూనుకుంటుందనీ అన్నారు .ప్రజా పాలనాఅనిమాటల్లోచెపుతూ,ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు.ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైనఅక్రమకేసులుపెడుతున్నారన్నారు.ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని మాట్లాడుతున్న తీరు చేతగాని తనానికి నిదర్శనమన్నారు. ఈ సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తి కావస్తున్న ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికీ మౌలిక సదుపాయాలు పాఠ్యపుస్తకాలు దుస్తులు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరోవైపు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకు వస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాలను పిలుస్తున్నాయని అన్నారు. కనీసం నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థుల నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు లేకుండా రాష్ట్రంలో అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు నడుస్తున్నాయని వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హమని అన్నారు. తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్, ఇతర బకాయిలు,విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ, ఫీజు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని మరియు జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేస్తూ, యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 23న నిర్వహించే చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయి, శివ ఇతర నాయకులు పాల్గొనారు.

# రేషన్ కార్డు అంటే ఆహార భద్రత

## ■ 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం దేశంలోనే ఒక రికార్డు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 21:** అభివృద్ధి, సంక్షేమం జోడెట్ల మాదిరిగా పరుగులు పెట్టిస్తున్నాం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు రేషన్ కార్డు అంటేనే ఆహార భద్రత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం బోనకల్లు మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు. అత్యంత పేదలతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాదు, సన్న బియ్యం కూడా ప్రజా ప్రభుత్వంలో పంపిణీ జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలో నే ఒక రికార్డు అని అన్నారు. లబ్ధిదారుల సంఖ్య రీత్యా చూసినా, సన్న బియ్యం వారీగా చూసిన ఈ దేశంలో ఆహార భద్రత విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని తెలిపారు. కొత్తగా పెళ్లి అయిన వాళ్ళు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు పేరు నమోదు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు, మార్పుల కోసం గత పది సంవత్సరాలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన ఫలితం కనిపించలేదని తెలిపారు. ఒక మధిర నియోజకవర్గంలోనే కొత్తగా 13,767 మంది లబ్ధిదారులకు ఒకేరోజు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన అంశం అన్నారు. రేషన్ కార్డులో జారీ అనేది ఉమ్మడి రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ కాగా ప్రతి సంవత్సరాలు పరిపాలించిన వారు ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెట్టామని తెలిపారు.

# కాలాకల్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు
- ప్రాణం తీసిన ఫామ్హౌస్ సరదా
- ఒకే స్కూటీపై నలుగురు ప్రయాణం
- ప్రాణాపాయ స్థితిలో ముగ్గురు యువకులు





**మేడ్చల్ -జూలై21:(నవభూమి ప్రతినిధి)** స్నేహితులతో కలిసి ఫామ్ హౌస్ కి వెళ్లి రాత్రి అక్కడే ఉండి తిరిగి ఇంటికి ఒకే స్కూటీపై నలుగురు వెళుతుండగా వెనక నుండి ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ముగ్గురికి గాయాలు కాగా ఆస్పత్రికి తరలించిన సంఘటన సోమవారం ఉదయం మనోహరాబాద్ మండల పరిధిలోని కాలాకల్ జాతీయా రహదారి ఎన్ హెచ్ 44 రాఘవేంద్ర హెూటల్ సమీపంలో చోటుచేసుకుంది.. ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్, అనకాపల్లికి చెందిన తేజ అనే వ్యక్తి బ్రతుకుతెరువు నిమిత్తం గత 20 రోజుల క్రితం మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లిలో నివాసం ఉంటున్నాడు. కాగా ఆదివారం నాడు తన స్నేహితులు అయిన ప్రవీణ్ ,మురళి,లోకేష్‌లతో కలిసి కూచరంలో గల ఒక ఫామ్ హౌస్‌కి వచ్చారు. తిరిగి సోమవారం ఉదయం వెళ్తుండగా ఉదయం7 గంటల సమయంలో కల్లకల్ రాఘవేంద్ర హెూటల్ సమీపంలో వెనక నుండి వస్తున్న కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తేజ ( 19) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా గాయపడ్డ ముగ్గురు చికిత్స కోసం హైదరాబాద్‌కి తరలించారు. గ్రామస్తుడు నాగ వెంకట అప్పంనాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

# నంది హిల్స్ సమస్యలను పరిష్కరిస్తా: రావుల శేషగిరి







**కుత్బుల్లాపూర్ - జూలై 21:(నవభూమి ప్రతినిధి,)** నియోజక వర్గం పరిధిలో గాజులరామారం డివిజన్ నంది హిల్స్‌లో సమస్యలపై పాదయాత్ర చేసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో నంది హిల్స్ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ రాంబాబు ట్రెజరర్ శరత్ శివరామకృష్ణ కుమార్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, అడ్వైజర్ ,జగదీష్ కుమార్ రెడ్డి, జంగారెడ్డి ,సురేష్ ,అగస్తయ్య , రాకేష్, శ్రీను, ఆవుల నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

# షాపూర్ నగర్ మార్కెట్ ఏర్పాటులో గుమ్మడి ఆంజనేయులు కృషి మరువలేనిది

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - జూలై 21:(నవభూమి ప్రతినిధి)** సూరారం డివిజన్ టిఎస్ఐఎసి కాలనీలో నిర్వహించిన గుమ్మడి ఆంజనేయులు దశదిన కర్మ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై గుమ్మడి ఆంజనేయులు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. షాపూర్‌నగర్ మార్కెట్ ఏర్పాటులో గుమ్మడి ఆంజనేయులు కృషిని గుర్తుచేసుకున్నారు. అతిపెద్ద పారిశ్రామిక వాడైన జీడిమెట్ల పారిశ్రామిక వాడలో నాడు కార్మికుల ఆకలిని తీర్చిన వ్యక్తి గుమ్మడి ఆంజనేయులు అని, షాపూర్ నగర్ మార్కెట్ ఏర్పాటుకు ఆయన చేసిన కృషి, సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బట్ట కృష్ణ, బొడ్డు వెంకటేశ్వర్ రావు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, డివిజన్ జనరల్ సెక్రటరీ సిద్ధిక్, నాయకులు చెక్క సురేష్, బర్ల శీను, సాయి బాబా, పలువురు నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ అంశాలపై చర్చించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్



**కుత్బుల్లాపూర్ - జూలై 21:(నవభూమి ప్రతినిధి)** శంభీపూర్లోనీ కార్యాలయం లో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు గారితో కూకట్పల్లి ఏమ్మెల్యే మధరవరం క్రిష్ణరావు మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి సమావేశమయ్యారు. వివిధ అంశాలపై చర్చించారు.

# వైభవంగా తొట్టెల ఊరేగింపు

- రైతులందరికీ పంటలు బాగా పండాలి: కాంగ్రెస్ నేత సాయిపేట శ్రీనివాస్



**మేడ్చల్- జూలై 21:(నవభూమి ప్రతినిధి)** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని ఎస్సీ కాలనీలో తొట్టెల ఊరిగింపు ను అంగరంగా వైభవంగా నిర్వహించారు. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో ప్రజలు భారీ ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని ఎస్సీ కాలనీలో యువకులందరూ కలిసి ఊరేగింపు కార్యక్రమానికి చాలా ఘనంగా నిర్వహించడం సంతోషకరం అన్నారు, అలాగే తెలంగాణ ప్రాంతంలో బోనాల పండుగకు చాలా ప్రత్యేకత ఉంటుందని కూడా సాయిపేట శ్రీనివాస్ తెలిపారు, మహిళలు ఎంతో సంతోషంగా ఆనందంగా జరుపుకునే గొప్ప పండగ ఈ బోనాల పండుగ అని ఆయన వివరించారు, అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి మీద ఉండాలని, అందరికీ ఆయురారోగ్య లు, సుఖ సంపదలు ఇవ్వాలని తెలిపారు, అదే విధంగా వర్షాలు బాగా కురిసి రైతనకు సిరి సంపదలు కలిగివ్వాలని అమ్మవారినీ కోరుకున్నట్లు సాయిపేట శ్రీనివాస్ వివరించారు, ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, నటరాజ్, పండు, బాబ్జీ, ఉదయ్, సంపత్, నవీన్, కృష్ణ, పవన్, నరేష్, రాకేష్, మనోహర్, డప్పు బాబు,తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే మల్ రెడ్డికి పట్నం ప్రజల వినతి
- త్వరలోనే నిర్మాణాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తెస్తాం
- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హామీ



**ఇబ్రహీంపట్నం, జులై 21 (నవభూమి ప్రతినిధి):** అసంపూర్తిగా ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రం ప్రజలు స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని కోరారు. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేను సోమవారం మున్సిపల్ పరిధిలోని పాత బస్టాండ్ సమీప ప్రజలు కలిసి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని వినతిపత్రం అందజేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతోందని వారు తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం నూతన భవన సముదాయాన్ని త్వరగా పూర్తిచేసే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం నిర్మాణాన్ని ప్రారంభించి కొంతమేర నిర్మించి వదిలేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయం భవనం పూర్తయి అందుబాటులోకి వస్తే పాత బస్టాండ్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అరకొర నిధులతో పనులను ప్రారంభించి చేతులు దులుపుకుందని అన్నారు. తాము వచ్చే రెండు నెలల్లోగా నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, ఉప్పరిగూడ పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు పాలకూర్ల ఐలేష్ గౌడ్, పాత బస్టాండ్ సమీప ప్రజలు ముత్యాల మహేందర్, తమ్మళ్ళ కృష్ణ, రోడ్డ నాగరాజు, గుర్జని మహేష్, సూదం రవీందర్, సూధం శ్రీనివాస్, ఎదుటి శివ, తమ్మల్ల హరీష్, రోడ్డ రాజు, శ్రీశైలం యాదవ్, గుర్జని శ్రవణ్ కుమార్, గుర్జని శివ, రొడ్డ వినోద్ కుమార్, రోడ్డ గణేష్, రోడ్డ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజు "బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్- 2024"పై ప్రసంగం




**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 21:** ఓడరేవులు,జల మార్గాలు,నౌకానిర్మాణం శాఖల మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రవేశపెట్టిన "బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్ - 2024"దేశానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఆశిస్తూ తమ పార్టీ మద్దతు తెలుపుతున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభం రోజున సోమవారం ప్రవేశపెట్టిన "బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్ -2024"పై ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, మా తెలంగాణ తీరరహిత రాష్ట్రమైనా కూడా వాణిజ్యం లో మాత్రం బాగా ముందున్నదన్నారు. ఐటీ, ఫార్మా, టెక్స్ టైల్స్ తదితర రంగాలలో ఎన్నో దేశాలకు తెలంగాణ ఎగుమతులు చేస్తోందని తెలిపారు.అటువంటిది, ఈ బిల్లులో ఉన్న సవరణలు తెలంగాణకూ, దేశానికీ ఎంతో ఉపయోగపడతాయని భావిస్తున్నామని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.

ఈ బిల్లులోని ముఖ్యాంశాలు క్లాజ్ 2 ప్రకారం "బిల్ ఆఫ్ లేడింగ్"లో పేరుండే వ్యక్తికి అన్ని హక్కులు, బాధ్యతలు వస్తాయని, వాణిజ్యం సూటిగా, నేరుగా జరుగనున్నదని పేర్కొన్నారు. క్లాజ్ 4 ద్వారా నిజమైన డాక్యుమెంట్స్ ఉన్నవారికి న్యాయపరంగా రక్షణ లభిస్తుందని,మోసాలను అడ్డుకునేందుకు ఇది దోహదపడుతుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.క్లాజ్ 5 కేంద్ర ప్రభుత్వానికి మార్గదర్శకాలు ఇవ్వాలనే అధికారం ఇస్తుందన్నారు.1856 నాటి పాత చట్టాన్ని రద్దు చేసి, కొత్త అవసరాలకు తగ్గట్టుగా ఇది రూపొందించబడిందన్నారు. మన దేశం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1.2 బిలియన్ టన్నుల సరుకులు మన ఓడరేవుల ద్వారా విదేశాలకు ఎగుమతి చేయడం జరిగిందని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఇది మన దేశ వాణిజ్య రంగంలో ఒక గొప్ప మైలురాయిగా చెప్పుకోవచ్చన్నారు. తెలంగాణ 2023-24ఆర్థిక సంవత్సరంలో సుమారు 10 బిలియన్ డాలర్ల ఎగుమతులు చేసిందని, హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ తదితర నగరాలలో నెలకొన్న మధ్య, చిన్న తరహా పరిశ్రమలలో ఉత్పత్తైన సరుకులు విదేశీ మార్కెట్లకు చేరేందుకు సముద్ర మార్గాన్ని ఉపయోగిస్తున్నట్లు ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఈ బిల్లుతో ఫార్మా కంపెనీలు మాత్రమే కాదు, చిన్న పరిశ్రమలకు, డాక్యుమెంట్ల క్లారిటీ, హక్కుల స్పష్టత వల్ల ఎంతో ఉపయోగం జరుగుతుందని తెలిపారు. విశాఖపట్నం, చెన్నై పోర్టుల ద్వారా తెలంగాణ నుంచి సరుకులు త్వరగా వెళ్లేలా ఇది మరింత దోహదం చేస్తుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఇందులో ఒకటి రెండు ఆందోళనలు కూడా ఉన్నాయని, ప్రపంచవ్యాప్తంగా ఈ-బిల్ (ఎలక్ట్రానిక్ బిల్స్ ఆఫ్ లేడింగ్) ఎక్కువగా వాడుతున్నారని, హైదరాబాద్ నగరంలో ఐటీ కంపెనీలు పెద్ద సంఖ్యలో ఉన్నందున ఈ బిల్లులో ఈ-బిల్ కు ప్రాధాన్యత ఉండాలని ఎంపీ వద్దిరాజు సూచించారు. చిన్న ఎగుమతిదారులు ఎదుర్కొనే వ్యాజ్యాలకు గాను అంతగా ఖర్చు పెట్టే పరిస్థితి ఉండదన్నారు.క్లాజ్ 4 కింద అవకతవకలు, అక్రమాలు నిరూపించాల్సిన భారాన్ని షిప్ మాస్టర్ మీద వేయడం సమస్యలకు దారి తీయవచ్చని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు. ఈ బిల్లుపై మధ్య, చిన్న తరహా పరిశ్రమల వారికి అంతగా అవగాహనే లేదని, తెలియని చట్టం వాళ్లకు ఉపయోగం కాకపోవచ్చని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. తెలంగాణ ఎగుమతిదారులు ఎక్కువగా అమెరికా, యూరోపియన్ యూనియన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తదితర దేశాలకు సరుకులు ఎగుమతి చేసేప్పుడు నాన్-నెగోషియబుల్ సీ వేబిల్స్ వాడుతారని, వాటిని ఈ బిల్లులో గుర్తించలేదని ఎంపీ వద్దిరాజు వివరించారు. ఈ-బిల్ లకు చట్టబద్ధ గుర్తింపు ఇవ్వాలని,హైదరాబాద్ ఐటీ పార్కుల ప్రతిభను దీనికి వాడుకోవచ్చని ఎంపీ రవిచంద్ర కేంద్ర ప్రభుత్వానికి సలహానిచ్చారు. ఏఫ్సీసీఐ లాంటి సంస్థల ద్వారా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మధ్య, చిన్న తరహా పరిశ్రమలు, చిన్న ఎగుమతిదారుల కోసం ప్రత్యేకంగా ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయాలని,కేసుల కోసం కోర్టుల చుట్టూ తిరగనవసరం లేకుండా చర్యలు తీసుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర సూచించారు.సీ వేబిల్స్ ను కూడా గుర్తించాలని, ఇది చాలా మంది చిన్న వ్యాపారులకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.హైదరాబాద్ డ్రైపోర్ట్, రీజనల్ రింగ్ రోడ్ వంటి వాటిని ఈ బిల్లుతో అనుసంధానించాలని, అప్పుడు నిజంగా మరింత ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీ రవిచంద్ర తెలిపారు.ఈ బిల్లు ద్వారా మన దేశ వాణిజ్య విధానాలు ప్రపంచ ప్రమాణాలకు దగ్గరగా వెళ్తున్నాయని, తెలంగాణ వంటి ఎగుమతుల ఆధారిత రాష్ట్రానికి ఇది పెద్ద ఊపిరిలా ఉంటుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.మధ్య, చిన్న తరహా పరిశ్రమలకు ఈ బిల్లు మరింత బలాన్నిస్తుందని,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు. ట్రేడ్ డాక్యుమెంట్లపై నమ్మకం పెరుగుతున్నందున ఈ బిల్లుకు తమ పార్టీ హృదయపూర్వకంగా మద్దతు ఇస్తున్నదని, తెలంగాణ అభివృద్ధికి, దేశాభివృద్ధికి ఇది ఒక గొప్ప అడుగు అవుతుందని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

# ఉషోదయ కాలనీ ఫేస్ -2 కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - జూలై 21:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేస్ -2 నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులకు నా శుభాకాంక్షలు. కాలనీ అభివృద్ధిలో ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు వారదులుగా ఉండి కాలనీ అభివృద్ధికై పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సమ్మయ్య యాదవ్, చిన్నా చౌదరి, తారా సింగ్, శివ నాయక్, ప్రసాద్, జునైద్, అధ్యక్షులు పి. పీరా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ఆంజనేయులు,ఉపాధ్యక్షులు మాధవ రావు, జీవన్ బాబు, వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, సంయుక్త కార్యదర్శి వినోద్ కుమార్, శ్రీనివాస్ రావు, కార్యనిర్వాహక కార్యదర్శి కామేశ్వర రావు, కళ్యాణ కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్- జూలై 21 (నవభూమి ప్రతినిధి)** డివిజన్ సుదర్శన్ రెడ్డి నగర్ లోని విరూపాక్ష, పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విరూపాక్ష స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, దేవాలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ప్రణవ్ గౌడ్, బబ్లిన్, సుదర్శన్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.బాబు గౌడ్, సభ్యులు సతీష్ గౌడ్, శ్రీనివాస్, శోభన్, నాయకులు సురేందర్ రెడ్డి, రాజు, కుంట వేణు, నల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన బోనాల ఉత్సవాలు

## చారిత్రాత్మక గోల్కొండలో వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి ఆషాడ మాసం తొలి బోనం సమర్పించడంతో జంటనగరాల్లో జాతర

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 21:** దేవాదాయ శాఖ, ఇతర శాఖల కృషి, పర్యవేక్షణతో నెల రోజుల పాటు జరిగిన బోనాల ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ అన్నారు. ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ ఆధారిత సమాజ సాంప్రదాయ సామూహిక తాత్వికత, బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ గడ్డమీద నుంచి ప్రపంచానికి ప్రదర్శితం అవుతుందన్నారు. తెలంగాణ సాంప్రదాయానికి అద్దంపట్టే బోనాల జాతరతో రాష్ట్రమంతటా ఆధ్యాత్మకత ఉట్టిపడిందన్నారు. గోల్కొండలో మొదటి బోనంతో ప్రారంభమైన ఆషాఢ బోనాల జాతరలాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి బోనం సమర్పించడంతో బోనాల ఘటం ముగుస్తుందన్నారు. బోనాల ఉత్సవాలు విజయంతం కావడానికి కృషి చేసిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు

# కేటీఆర్‌ను కలిసిన బన్నాల ప్రవీణ్,

## ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

**ఉప్పల్, నవభూమి, జూలై 21** తెలంగాణ రాష్ట్ర ఐటి మున్సిపల్ శాఖ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావును నందినగర్లోని వారి నివాసంలో కలిసి శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు, పార్టీ బలోపేతానికి సూచనలు సలహాలు ఇచ్చినట్లు బన్నాల తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, బాలకృష్ణ గౌడ్, జిల్లాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.



# జిల్లాల్లో రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 21:** ఒక్కో రోజు ఒక్కో చోట అంచనాలకు మించిన భారీ వర్షం కురుస్తుంది. అందుకే వర్షాలు కురిసే ఈ రెండు నెలల సీజన్లో అన్ని విభాగాల అధికారులు జిల్లాల్లో అందుబాటులో ఉండాలి. అదమరచి ఉండకుండా అప్రమత్తంగా ఉండాలి. ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ అందించే వర్ష సూచనలను వెంటనే అన్ని గ్రామాలకు చేరవేసేలా కలెక్టర్లు బాధ్యత వహించాలి. దీంతో కనీసం మూడు గంటల ముందే రైతులు, ప్రజలను అప్రమత్తం చేసే వీలుంటుంది. జూన్ నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 21 శాతం వర్షపాతం తక్కువగా నమోదైంది. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా జీహెచ్ఎంసీ పరిధిలో ట్రాఫిక్ ఇబ్బందులు, నీరు నిల్వ ఉన్నచోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు అన్ని విభాగాలు మరింత సమర్థంగా పని చేయాలి. ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేలా జీహెచ్ఎంసీతో పాటు పోలీస్, ట్రాఫిక్ విభాగాలు, ఎన్డీ ఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా అధ్వర్యంలోని 150 టీమ్లు వెంటనే రంగంలోకి దిగాలి. సిబ్బందితో పాటు అధికారులు నేరుగా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలి. హైదరాబాద్ పరిధిలో పోలీస్ కమిషనర్లతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసేలా జిల్లా కలెక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలి. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూం నుంచి సమన్వయం చేసుకోవాలి. జిల్లాల పరిధిలో వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలి. కొన్ని చోట్ల పిడుగు పాటుతో చనిపోతున్న వార్తలు వస్తున్నాయి. అటువంటి వివరాలను కూడా నమోదు చేయాలి. భవిష్యత్తులో వారికి ప్రభుత్వ పరంగా సాయం అందించే వీలుంటుంది. వర్షాల సీజన్లో డెంగీతో పాటు సీజనల్ జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ సన్నద్ధంగా ఉండాలి.